పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 42 | వరంగల్ | గురువారం, 23 అక్టోబర్ 2025 | పేజీలు : 03




## పోలీసు అమరులకు ఘన నివాళి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా రాజీవ్ చౌరస్తాలో పోలీసులు, స్థానికులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు క్యాండిల్ ర్యాలీతో నివాళులు అర్పించారు. సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సైలు పవన్ కుమార్, లింగారెడ్డి, స్థానిక వ్యాపారులు, విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి
- చెర్లపాలెం లో 69వ ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు
- ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సేవలతో కార్యక్రమం

3





# బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

### స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం : కలెక్టర్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి వాణి, లింగాలఘణపురం : వచ్చే నెలలో జరగనున్న లింఘాల ఘనపూర్ మండలం జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని చేపట్టాలిసిన ఏర్పాట్ల పైన బుధవారం వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వచ్చే నెల 4 వ తేదీ నుండి 17 న జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.వచ్చే నెల 10 వ తేదీన జరిగే స్వామి కల్యాణనికి అన్ని శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలన్నారు.గుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు, రెండు గుండాల వద్ద ఫెన్సింగ్, గ్రామం నుండి ఆలయానికి వచ్చేందుకు సీసీ రోడ్, కల్యాణ మండపం వద్ద పిచ్చి చెట్లను తొలగింపు,ల్యాండ్ లేవలింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారుల సహకారం తో స్వామి నిత్య కైంకార్యానికి పూల తోట ఏర్పాటు చేయాలని, ఆలయ సమీపం అంత నీట్ గా చేసి నీడ ను ఇచ్చే చెట్ల ను పెట్టి పచ్చదనం తో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారేలా చేయాలన్నారు. సెంట్రల్ లైటింగ్, రెడీ మెడ్ గా రెండు టాయిలెట్స్ లను అందుబాటులో పెట్టాలన్నారు. శానిటేషన్ పక్కాగా జరగాలని, 24 గంటలు తాగు నీరు, విద్యుత్, మెడికల్ క్యాంపు, పోలీస్ భద్రత ఉండాలన్నారు. నవంబర్ 3 వ తేదీ వరకు అన్ని పనులు అయిపోవాలన్నారు.ముమ్మందు జీడికల్ దేవస్థానం కి సంబంధించి. మాస్టర్ ప్లాన్ తయారు చేసి శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యం కుడా ఉండాలని కోరారు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.వివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహించామని, ప్రత్యేక దృష్టి తో ఈసారి కూడా అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగాం ఆర్డీఓ గోపీరామ్ ని స్పెషల్ అధికారి గా నియమించామని అలాగే కంట్రోల్ రూమ్ రూమును కూడా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.సీసీ రోడ్, మెట్లు, బుష్ క్లియరెన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని... ఎక్కువ శానిటేషన్ వర్కర్స్ పెట్టి ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేల చూడాలని డిపిఓని ఆదేశించారు.శాశ్వతంగా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కి కుడా చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ సిబ్బంది, మెడిసన్స్, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి తెలిపారు. ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని.. ఎక్కువ బస్ లు తిరిగేలా ఆర్టీసీ అధికారులు చూడాలని, గత జాతర సందర్భంగా... శాశ్వతంగా ట్రాన్స్ఫర్మ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రోటోకల్ సమస్య లు రాకుండా,చైన్ స్నాచింగ్ జరగకుండా చూడాలన్నారు. క్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి 3 సార్లు టెస్ట్ చేస్తూ తాగునీరు ఎలాంటి కలుషితం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేందర్ నాయక్, ఆర్డీ వో గోపిరామ్, డిపిఓ స్వరూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, డైరెక్టర్ లు,విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సూచనలు
- టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : కొంతమంది దురుద్దేశంతో తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని అలాంటి వారిపై తగిన గుణపాఠం చెప్పే విధంగా తిప్పి కొట్టాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రాజేందర్రెడ్డి పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా ఒక ముఖ్యమైన ఆయుధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయడం ప్రతి సోషల్ మీడియా కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు.



ప్రజలతో నిత్యం మమేకమవుతూ, వాస్తవాలను స్పష్టంగా వివరించడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంపొందించాలి. తప్పుడు ప్రచారాలను సమర్థంగా ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీ తీరును సజీవంగా చూపించాలి, అని సూచించారు.సమీక్ష సమావేశంలో సోషల్ మీడియా కార్యకలాపాలపై చర్చ జరగడంతో పాటు, భవిష్యత్తు వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి మండలంలో సమన్వయం బలోపేతం చేస్తూ, కార్యకర్తల మధ్య సమాచార పంచుకోవడాన్ని వేగవంతం చేసే నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, సురేష్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా మండల గ్రామ కోఆర్డినేటర్లు, యువకార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం
- మార్కెట్ చైర్పర్సన్ మంజుల

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలోని బొమ్మెర పెద్ద తండా (B)రాఘవపురం మంచుప్ల పెద్దతండ (M) పెద్దతండ (K) (IKP) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాకసత్యనారాయణమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాల,' తేమశాతం కొలిచే పరికరాలు, సక్రమంగా పనిచేయాలి చెల్లింపు సమయానికి జరగాలి సంబంధించిన అధికారులు ఆదేశించారు. రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతాయి రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రామారావు మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, ఏపీఎం చంద్రశేఖర్ వివిధ గ్రామాల ఏవో లు జిపిఏ లు మాజీ సర్పంచ్ లు జలగం నాగభూషణం, గుగులోతు వాలు, యాకాంతరావు మజ్జిగ శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ. సలీం ఎండీ మదర్, ములుగురి యాకయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు బత్తిని సురేష్,ముసుకు శీను, లాకావత్ రవి, జోగు పరశురాములు, సోమల, లావుడియా బాలాజీ, వ్యవసాయ అధికారులు ఐకేపీ సీసీలు స్థానికరైతులు స్థానిక ప్రజా ప్రతినిధులు సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్, మంగలి బండ తండా, జాఫర్ గూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక అభివృద్ధి నిధులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని తెలిపారు. గడిచిన 2ఏళ్ల లోనే 1400కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల కళ్ళ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు. ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ప్రతీ తండాకు పక్కా రోడ్డు ఉండాలని 30కోట్లతో అన్ని తండాలకు బిటీ రోడ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నీడిగొండ, ఫతేషాపూర్, మాదారం మీదుగా ఖిలాషపూర్ వరకు 6కోట్లతో బిటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట, రిజర్వాయర్ల వెంట తిరుగుతూ అధికారులతో మాట్లాడుతూ కాలువలు తీయించడం, మారమ్మత్తు పనులు చేయించడం, సిసి లైనింగ్ చేయించడం వల్ల ఈ రోజు అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించగలుగుతున్నామని అన్నారు. యాసంగిలో కూడా పటేల్ గూడెం చెరువు నింపి రఘునాథపల్లి రైతులకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలందరూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్, మయిస్చర్ మిషన్, త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కల్లానికి వచ్చిన ధన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతె మిల్లర్లు కనీసం 2వేలు కూడా పెట్టారని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనడం లేదని వెల్లడించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో, డిఆర్ డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టై, బెల్టుల బహూకరణ

## ప్రధానోపాధ్యాయుడు కూరేళ్ల మల్లారెడ్డి ఔదార్యం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండలం జడ్పీ హెచ్ఎస్ బొమ్మెర పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ సుమారు 5000 రూపాయల విలువైన టై, బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల మల్లారెడ్డి తన సొంత ఖర్చులతో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు శుభ్రంగా యూనిఫామ్, షూ, టై లను ధరించి పాఠశాలకు హాజరుకావాలని ,అలాగే ప్రైవేటు విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై కష్టపడి చదివి బమ్మెర గ్రామ పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు , వెంకటేశ్వర్లు, నరసింహస్వామి ,యాకూబ్ పాషా ,స్వామి ,లావణ్య కుమారి , నూర్జహాన్ బేగం పాల్గొన్నారు.






# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- చెర్లపాలెం లో 69వ ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు
- ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సేవలతో కార్యక్రమం



పాలకుర్తి వాణి, తొర్రూరు : విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ట్రస్ట్ చైర్మన్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో 69వ SGFI జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఎంపిక క్రీడోత్సవాలు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరిచేలా అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత. గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగే ప్రతిభలు ఎన్నో ఉన్నాయి. అలాంటి పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వడం, వారికి వేదిక కల్పించడం మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం, అని తెలిపారు.క్రీడలు శారీరక దృఢతతో పాటు మానసిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, టీమ్ స్పిరిట్ వంటి విలువలను క్రీడల ద్వారా అలవర్చుకోవాలని సూచించారు.ఈ క్రీడోత్సవాల నిర్వహణకు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 1,30,000 (ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం మరింత ప్రేరణాత్మకంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల తరపున అధ్యాపకులు మాట్లాడుతూ, ఝాన్సి రాజేందర్ రెడ్డి సామాజిక సేవలకు మాటలు సరిపోవు. గ్రామీణ విద్యార్థులకు క్రీడా అవకాశాలు కల్పించడంలో వారు చూపుతున్న దాతృత్వం ప్రశంసనీయం, అని అన్నారు. ట్రస్ట్ గతంలో కూడా పలు జిల్లాలో గ్రామాల్లో విద్యా సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మహిళా సాధికారత కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసులు గెలుచుకుంది. ఈ క్రమంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల అభివృద్ధికి చేయూతనందిస్తోంది.కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి విజేత విద్యార్థులకు బహుమతులు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. మీ కృషి, ప్రతిభ రాష్ట్ర స్థాయిలో వెలుగొందాలని కోరుకుంటున్నాను, అని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యతోనే పేదరిక నిర్మూలన

**ఇన్ఫోసిస్ రాపాక స్వాతి నాగరాజు**




**పాలకుర్తి వాణి, జనగామ:** సమాజంలో పేదరిక నిర్మూలన కేవలం విద్య తోనే సాధ్యం అని ఇన్ఫోసిస్ సంస్థ సేవా విభాగం మమత' కోఆర్డినేటర్ రాపాక స్వాతి అన్నారు. జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు తమ సంస్థ తరపున మూడు కంప్యూటర్లు వితరణ చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సునంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాతి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద తమ సంస్థ చేపట్టిన వితరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థ లు ప్రత్యేకించి బాలికలు చదివే సంస్థల కు కంప్యూటర్స్ వితరణ చేస్తున్నట్లు తెలిపారు. తన జన్మభూమి పై గల మమకారం తో తమ నాన్నగారు పుర ప్రముఖులు ఫజ్జూరి జయహరి కోరిక మేరకు ఈ కళాశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ స్వాతి భర్త రాపాక నాగరాజు మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నాయకురాలు సుధా నారాయణ మూర్తి ప్రోత్సాహంతో మన ప్రాంతంలో ఇప్పటి వరకు పల్లగుట్ట, ములుగు, పాలకుర్తి, చిల్పూర్, రాయపర్తి పాఠశాలలకు కంప్యూటర్స్ వితరణ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ స్వాతి దంపతుల సేవా నిరతి, జన్మభూమి పై గల ప్రేమ ను అభినందించారు. ఈ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలకు తమ సేవలు విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు గట్టు వెంకన్న, పురప్రముఖులు అరుగుల శ్రీనివాస్, మహంకాళి హరిశ్చంద్ర గుప్త, బిజ్జల నవీన్, పి. నసింహారావు, గట్టు శ్రీనివాస్, ఆర్ . జగదీష్, మాశెట్టి సంతోష్, కళాశాల లెక్చరర్లు ఎస్. కృష్ణయ్య, వి. సంతోషి, సిహెచ్. ప్రభావతి, ఎన్. కృష్ణవేణి, జి. సిందూజ పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** లింగాల గణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ నిర్మాణాలను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు.మొత్తం ఎన్ని నిర్మాణాలు ఈ గ్రామంలో జరుగుతున్నాయి అని... అవి ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకుని వాటిని కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేయాలన్నారు. దశ ల వారీగా నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తూ.. ప్రభుత్వం అందించే ఆర్థిక ఆసరా ని పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** పాలకుర్తి మండల కేంద్రంలోని పలు సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాచర్ల సారయ్య జాన్ వెస్లీ దృష్టికి తీసుకెళ్లారు.మంగళవారం హైదరాబాదులో సిపిఎం కార్యాలయంలో జాన్ వెస్లీ తో సమావేశమై పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. నత్త నడకన సాగుతున్న పాలకుర్తి రిజర్వాయర్ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పేరుతో స్మృతి వనం ఏర్పాటు చేయా లన్నారు చేయాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని పోస్టుమార్టం గదిని నిర్మాణంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాలకుర్తి, కొడకండ్ల రూట్ లో బస్సుల సౌకర్యం పెంచాలని,పాలకుర్తి తిరుమలగిరి, పాలకుర్తి సిటీ తొర్రూరు రోడ్లో బస్సుల సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. పాలకుర్తి లో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.

# పోలీస్ జాగృతి కార్యక్రమాలతోనే ప్రజల్లో చైతన్యం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్భంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు? మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూడ నమ్మకాలు, షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలన్నారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341